# పత్రికా ప్రకటన

## సివిల్స్ కు ఉచిత శిక్షణ

ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్ అద్వర్యం లో సివిల్స్ సర్వీస్ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్ధులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నటు శ్రీ డి. వి. రమణ మూర్తి , సంయుక్త సంచాలకులు, సాంఘిక సంక్షేమ శాఖ, విశాఖపట్నం జిల్లా వారు తెలిపారు. అక్టోబర్ నెలలో ప్రారంభమయ్యే ఆ తరగతులలో అడ్మిషన్స్ పొందు అభ్యర్ధులు కోసం ఈ నెల 27 తేదిన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలియజేసారు. పరీక్షకు హాజరుకాదలచుకున్న విద్యార్ధులు ఈ నెల 12వ తేది లోగా www.jnanabhumi.ap.gov.in web site లో దరఖాస్తు చేసుకోవల్సిందిగా సూచించారు.

**అవగాహన సదస్సు**

జిల్లా లో విద్యార్ధులకు పోటీ పరీక్షలకు సంబంధించి అవగాహన సమవేశాన్ని ఈ నెల 9వ తేది (గురువారం) ఉదయం 11.00 గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు సంయుక్త సంచాలకులు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యర్ధులకు ఉపయుక్తంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ఉచిత శిక్షణ తరగతులను జిల్లాలోని అభ్యర్ధులు గరిష్టంగా వినియోగించుకోవాలని సూచించారు. ఏపీ స్టడీ సర్కిల్ సంచాలకులు శ్రీ ఉసురుపాటి వెంకటేశ్వర్లు(Rtd., IAS), ప్రొఫెసర్ పి. వి. జి. డి. ప్రసాద్ రెడ్డి, ఉప కులపతి, ఆంధ్ర యూనివర్సిటి, శ్రీ డి. వి. రమణ మూర్తి, సంయుక్త సంచాలకులు, సాంఘిక సంక్షేమ శాఖ, శ్రీ ఎస్.ఎ.డి. పాల్, డైరెక్టర్ యు.జి.సి., హెచ్.ఆర్.డి., సెంటర్, మరియు ప్రొఫెసర్ విజయ్ మెహన్, డిన్ ఆఫ్ స్టూడెంట్ అఫర్స్ మొదలగునవారు ఈ సమావేశములో పాల్గొన్ని అభ్యర్దులకు ప్రవేశ పరీక్షలకు సంబంధించి తగిన సూచనలు ఇస్తామన్ని తెలిపారు. ఎద్దైనా డిగ్రీ పూర్తి చేసినవారు ఈ శిక్షణ తరగతులకు హాజరు కావచ్చు. మొత్తం 150 సీట్లు ఉండగా సింగభాగం బడుగు, బలహీన వర్గాలకు కేటాయిస్తామని, ఆయా వర్గాలు సద్వినియోగం చేసుకోవలని సూచించారు. సమావేశానికి హాజరుకగోరు అభ్యర్ధులు ఈ లింక్ **Google meet link :-** https://meet.google.com/tke-zmzd-vbn?authuser=0 ద్వార పాల్గనాలని సూచించారు.

**తేది: 06.09.2021**

సంయుక్త సంచాలకులు,
సాంఘిక సంక్షేమ శాఖ,
విశాఖపట్నం.